
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కామాక్షితాయికి బంగారు సరుదు బహుకరణ



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి దామరమడుగు వాస్తవ్యులు చింతలపల్లి శ్రీదర్‌రెడ్డి ధర్మపత్ని మాధవి శ్రీవార్ల నిత్య కల్యాణం నందు శ్రీగంగా కామాక్షి అమ్మవార్ల ఉత్సమూర్తులను అలంకరించుటకు15 గ్రాముల 560 మిల్లి గ్రాముల బంగారు సరుదు సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యంనాయుడు దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు ,పాలకమండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్,గుమ్మ రఘ రామయ్య ,ముంగరశివకుమార్, దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ప్రసాదాలు అందజేశారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**వింజమూరు,జనవరి1ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని వింజమూరు వైసిపి నాయకులు ఆదివారం ఉదయగిరిలో కలిసి శాలువాలతో ఆత్మీయంగా సన్మానించి పూల బొకేలాలను అందజేశారు. ఈసందర్భంగా ఉదయగిరి ప్రచార కార్యదర్శి శాంతకుమారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలు సాధించాలని ప్రతి ఒక్కరూ సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. 2024లో వైసిపి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వింజమూరు సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, నాయకులు బయపురెడ్డి విజయ కృష్ణారెడ్డి,బండి కృష్ణారెడ్డి, మండాది గోవిందరెడ్డి, ఎనిమిరెడ్డి కొండలరెడ్డి, భోగిరెడ్డిచంద్రారెడ్డి , భోజనపు గోపి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, మురళి , మద్దూరు చంద్రశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొనా న్నరు.

## ఎంపి,మంత్రి,ఎమ్మెల్యేలను కలిసిన అంకినపల్లి



**వింజమూరు, జనవరి1ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ , సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిలను నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి, వైసిపి యువనాయకులు అంకినపల్లి శివశంకర్‌రెడ్డి లు వైసిపి నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. స్వీట్లు పంచిపెట్టారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ నూతన ఉత్తేజంతో గడపాలన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు .

## అమరా క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి,జనవరి 1 ప్రభాతవార్త** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నేత, ప్రముఖ వస్త్ర వ్యాపారి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, వైసిపి నేత అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా స్వీయ నిధులతో చేయించిన క్యాలెండర్లను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. నూతన సంవత్సర సందర్భంగా సచివాలయం వద్ద ఆదివారం అమరా క్యాలెండర్లను ఎమ్మెల్యే విడుదల చేశారు. అమరా దాతృత్వాన్ని, సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారా యణ, దామిశెట్టి సుధీర్‌నాయుడు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, దేగారామయ్య యాదవ్,గంధం ప్రసన్నాం జనే యులు,మండలి కృష్ణారావు, వాకాటి మాల్యాద్రి, సురేష్‌రెడ్డి, కుందుర్తి కామయ్య, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చినపుల్లయ్య, సిఎస్ డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## చంద్రమోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మురళీమోహన్ రాజు



**నెల్లూరు జనవరి 1, ప్రభాతవార్త–వైద్యం** పినాకిని ఎల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అ ధికార ప్రతినిధి కె.మురళీమోహన్‌రాజు తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డిని అల్లీపు రంలో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛానిచ్చి, శాలువాతో ఆయనను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఇటీవల కాలంలో టీడీపీలో చేరిన రాజును తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని సోమిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కోవూరు నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సోమ.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కొండబిట్రగుంటలో శ్రీ స్వామి వారి ఉత్తరద్వార దర్శనం

**బిట్రగుంట, జనవరి 1 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి ఎ.రాధాకృష్ణలు తెలిపారు. శ్రీ స్వామి వారి దర్శనం ఉదయం 5.30 గంటలకు ఏర్పాటు చేయబడిందని కావున భక్తులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## జిల్లా జడ్జికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 1,ప్రభాతవార్త:** నూతన సంవత్సరం పురస్కరించు కుని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.యామినికి వారి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్‌బాబు మర్యా దపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**వెంకటాచలం జనవరి 1,ప్రభాతవార్త** బడు బలహీన వర్గాలు అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవరన్‌రెడ్డి తెలిపారు.మండల పరిదిలోని ఎర్రగుంట వద్ద ఉన్న కమ్యూనిటి హాల్‌లో నూతనంగా మంజూరైన కోత్త పెన్షన్ లబ్దిదారులకు పంపిణి చేశారు.అనం తరం మంత్రి కాకాణి మాట్లడుతూ గతంలో సామజీక పెన్షన్ మంజూరు కావలంటే ఆ గ్రామంలో ఎవ్వరైన వ్యక్తులు మరణిస్తే తప్ప మురోకరికి పంపిణి చేసే వారన్నారు.అర్హుత కల్గిన ప్రతి కుటుంబానికి నేరుగా సచివాలయ వ్యవస్ద ద్వారా ఇంటికి వచ్చి పెన్షన్ నమోదు చేసి పేదవాడికి అందజేశామన్నారు.టిడిపి ప్రభుత్వ హయంలో జన్మభూమి కమిటిలు పేర్లుతో కేవలం టిడిపి నాయకులు చేప్పి పేర్లు మాత్రమే ఇచ్చేవారున్నారు.జగన్‌మోహన్‌రెడిప్రభుత్వ రాజకీయాలకు అతీతంగా నేరుగా పేదవాడికి పెన్షన్ అందజేశామన్నారు.ఎన్నికల హామీలో చేప్పిన విదంగా విడతలు వారిగా పెంచి 2750 పున్షన్ అందజేయటం జరిగిందన్నారు.గతంలో 400 కొట్లు ఖర్చు చేయటా ఇప్పడు 1765 కోట్లు ఖర్చు చేస్తు న్నామన్నారు.ఎర్రగుంటలో మంత్రి కాకాణి నేరుగా లబ్దిదారుని ఇంటికి వెళ్లీ పెన్షన్ అందజేశారు.ఈకార్యక్రములో సర్వేపల్లి పరిశీలకురాలు కోడూరు కల్పలతరెడ్డి డిఆర్‌డిఏ పిడి సాంబశివరెడ్డి,ఎంపీడివో సుస్మిత,ఎంపిపి మందా కవిత,ఉప ఎంపిపి కనుపూరు కొదండరామిరెడ్డి,జిల్లా వైసిపి అధికార ప్రతినిధి మండల వెం కటశేషయ్య,వేమారెడ్డి రఘునందనరెడ్డి పాల్గొన్నారు.

# బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**నెల్లూరుటౌన్, జనవరి 1, ప్రభాతవార్త:** బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు విద్యార్థులకు ఉద్బోధించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వాత్సల్య అనాధ శరణాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాలను, వంటగదిని, డైనింగ్ హాలును, వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి నిర్వాహకులు సాంబశివరావు విద్యార్థులతో కాసేపు ముచ్చటటించారు. శరణాలయం నిర్వహణ వసతి ఏర్పాట్లు, విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారు నేర్చుకున్న వేదాలు, భగవద్గీత శ్లోకాలు జిల్లా కలెక్టర్‌కు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి పథకం మొదట్లో వర్తించనప్పుడు ఆవిషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శరణాలయంలోని 64 మంది విద్యార్థులకు మంజూరయ్యేలాగా కృషి చేసినందుకు ఈ సందర్భంగా నిర్వాహకులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశ్రమానికి బెడ్‌షీట్లు, స్వీట్లు, పండ్లు, నోటు పుస్తకాలు తదితర స్టేషనరీ వస్తువులు, బూట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా యంత్రాంగం తరపున వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## స్పందన వేదికను సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు పరిష్కారం పొందాలని కమిషనర్ హరిత ఆకాంక్షించారు. సోమవారం కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు 0861 2355678 నెంబరుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, అనంతరం కార్యాలయంలో కమిషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయ వచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యంత్రాంగం



**నెల్లూరు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబును వారి క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో సమ కూర్చిన 50 బెడ్ షీట్‌లను అనాథ ఆశ్రమాలకు ఉచితంగా పంపి ణీ చేసేందుకు సంయుక్త కలెక్టర్, డీఆర్‌వో జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ రోణంకి కూ ర్మనాథ్, సెబ్ జేడీ శ్రీలక్ష్మి, ట్రైనీ కలెక్టర్ జి.విద్యాధరి, డీఆ ర్‌వో వెంకటనారా యణమ్మ, నుడా వైస్‌చైర్మన్ టి.బాపిరెడ్డి, నె ల్లూరు, కావలి ఆర్డీవోలు ఎ.మలోల, సీనా నాయక్, పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి



**నెల్లూరు కార్పోరేషన్ జనవరి 1 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు,జిల్లా పార్టీ అద్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లా ప్రజలకు ,నాయకులకు,కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని 2023 అందరికి ఎంతో మంచి జరగాలని ఆయన కాంక్షించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాతాతల కళ్ళలో ఆనందాన్ని చూడాలని పెన్షన్ పెంచి వారికి అందచేయడం అభినందనీయమని అన్నారు. 2024లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ఇందుకు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున కృషి చేయాలని ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## జేసీకి శుభాకాంక్షలు తెలిపిన యశ్వంత్ సింగ్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌కు ఆదివారం జేసీ బంగ్లాలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యశ్వంత్ సింగ్ ఆధ్వర్యంలో, జిల్లా కార్యదర్శి నవీన్, మస్తాన్, తెలంగాణా బీజేపీ మేడ్చల్ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


## జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ నూతన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిబ్బందితో పాటు జిల్లా పరిషత్ సీఈవో బి.చిరంజీవి పాల్గొన్నారు. అనంతరం సీఈవో చిరంజీవి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

# టీడీపీ నేతల నివాసాల్లో కోలాహలం





**నెల్లూరు జనవరి 1, ప్రభాతవార్త–వైద్యం** కోలాహలంగా నూతన సంవత్సరంతో అల్లీపురం, నగరంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నేతల పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్ర మో హన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద. రవి చంద్ర, టీడీపీ నెల్లూరు జిల్లా అబ్దుల్‌అజీజ్, టీ డీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు .శ్రీని వా సుల రెడ్డిల నివాసాలు నూతన సంవత్సర వేడుక లతో ఆదివారం అంబరాన్ని తాకాయి. సోమిరెడ్డి. చంద్రమోహన్‌రెడ్డి రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్, పెళ్ళకూరు.శ్రీనివాసులరెడ్డి నివాసాల్లో ఉదయం 6 గంటల నుండే కార్యకర్తలు నాయకులతో కిటకిటలాడాయి. అందరి గృహాల్లో నూతన సం వత్సరంలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఆనందత్సో వాల మధ్య ఘనంగా జరిగాయి. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో భారీ కేకులను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. నేతల నివా సాలకు వచ్చిన వారందరినీ పేరు పేరునా నా యకులు ఆప్యాయంగా పలకరిస్తూ అందరికి నూ తన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు గజమాలలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో తమ తమ నాయకుల నివాసాలకు చేరుకుని వారిని ఘనంగా సత్కరించి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణా సంచాను పేల్చి ఆనందోత్సవాలు, ఈలలతో ఘ నంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సో మిరెడ్డి, రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్, పెళ్ళకూరు.శ్రీనివాసులరెడ్డిలు మాట్లాడుతూ ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానులతో సహా నూ తన ఉత్సాహంతో పనిచేస్తూ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు.

## నోటీసుల సవరింపు అనంతరం పెన్షన్ పంపిణీ



**ఆత్మకూరు,జనవరి1ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని 4వ వార్డ్‌లోని జెఆర్‌పేట మేధస్కూల్ ప్రాంతంలో ఉన్న నవాజ్‌సాహెబ్‌కు ఆన్‌లైన్‌లో అధికపొలం చూపిస్తున్న కారణంగా పెన్షన్ నిలుపుదలకు నోటీసులు ఇవ్వగా నోటీసులను అందుకున్న అతను తనకు పొలం లేదని ధృవీకరణ పత్రాలు ఇవ్వడంతో ఎటువంటి రిమార్కులు లేని కారణంగా తిరిగి అతిన పెన్షన్ కొనసాగిస్తూ నేడు ఇంటివద్దకు వెళ్ళి పెంచిన నూతన పెన్షన్‌ను ఆ వార్డు పరిధిలోని ఇరిగేషన్ సచివాలయ వెల్ఫేర్ అధికారి ప్రమీలరాణి స్థానిక వార్డు వాలంటీర్ ఎస్.డి.హసీనాతో కలిసి అందజేశారు.

## విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన వార్డ్ కౌన్సిలర్లు




ఆత్మకూరు,జనవరి1ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలోని బైపాస్‌రోడ్డులో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులతో 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా హాస్టల్లో భారీ కేక్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులతో కేక్‌ను కట్‌చేయించి కేక్, స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా సూరా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థి భవిష్యత్తు సంతోషంగా కొనసాగాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులందరూ నూతన సంవత్సరం తొలి రోజు ఆనందంగా ఉండేందుకే తాను వచ్చానన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచిమార్కులు సాధించాలన్నారు. హాస్టల్లో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో 2వ వార్డ్ కౌన్సిలర్ శివకోటారెడ్డి, 9వ వాడర్డు వైసిపి ఇన్‌చార్జ్ చిన్నపరెడ్డి, హాస్టల్ వార్డెన్ చంద్రశేఖర్, విద్యా కమిటీ చైర్మెన్ మల్లిఖార్జున, శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపెన్షన్లు పంపిణి చేసిన కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ



బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం పరిధిలోని 5 సచివాలయంలో కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ కొత్తపెన్షన్లు పంపీణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన ప్రకారం 250 రూపాయాలు పెన్షన్ పెంచి 2750 రూపాయాలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు.ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని,అలాగే కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అభివృద్ధికి నిర్వచనం అని ఆమె ప్రశంసించారు.ఈకార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ కృపాకరం, డిజిటల్ అసిస్టెంట్ చలపతి, వినయ్ సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.

## యర్రంరెడ్డిని సన్మానించిన అభిమానులు



**బుచి ్చ జనవరి 1 ప్రభాతవార్త** వైసిపి నాయకులు మాజీ పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి స్వగ్రహంలో నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరిగాయి.పలువురు వైసిపినాయకులు,అభిమానులు ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులకు,అభిమానులకు ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.2024లో జరగనున్న ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,మోర్ల మురళీ,చెంబేటి ప్రసాద్,వాయిగండ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గోన్నారు.

## ఈదూరులో సీపీఎం సభ్యత్వ నమోదు

తోటపల్లిగూడూరు, జనవరి 1, ప్రభాతవార్త: మండలంలో సీపీఎం పార్టీ మరింత బలోపేతం చేసేందుకు గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా నిర్వహించడంలో ఆ పార్టీ నేతలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి నుంచి దివంగత గోడ శేషయ్య నాయకత్వంలో పార్టీ శ్రేణులు పని చేసేవి ఇది దృష్టిలో పెట్టుకుని గ్రామంలో ఆదివారం సీపీఎం మండల పార్టీ అధ్యక్షులు వేగూరు వెంకయ్య ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు కాల్తిరెడ్డి రమణమ్మ, పచ్చ మధు, గోడ మల్లికార్జున, ఎంబేటి పోలయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిగ్‌బాస్ ఆదిరెడ్డిని సత్కరించిన మెట్టుకూరు చిరంజీవిరెడ్డి

**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** కోట్లాది మంది ప్రజలు అభిమానిస్తున్న బిగ్‌బాస్ సీజన్‌లో 6లోకి అడుగుపెట్టిన ఆదిరెడ్డిని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి రాష్ట్ర యువనేత మెట్టుకూరు చిరంజీవిరెడ్డి దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. కావలి జనతాపేటలోని ఆదిరెడ్డి నివాసంలో ఆదివారం మెట్టుకూరు చిరంజీవిరెడ్డి తన అనుయాయులతో బిగ్‌బాస్ ఆదిరెడ్డిని అభినందించారు.ఈ సందర్భంగా మెట్టుకూరు మాట్లాడారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడులో జన్మించిన ఆదిరెడ్డి బిగ్‌బాస్ సీజన్ 6లోకి అడుగుపెట్టి టాప్ 4 కంటెంట్‌గా నిలబడటం ఎంతో గర్వకారణమన్నారు.ఉదయగిరి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొచ్చాడని అభినందించారు. గత కరోనా సమయంలో ప్రముఖ నటుడు సోనోసూద్ ఫౌండేషన్‌కు ఐదు నెలల పెన్షన్‌ను ఆయన చెల్లెలు నాగలక్ష్మి ద్వారా అందజేయించి ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందారన్నారు. అంతేకాకుండా స్వర్గీయ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సమక్షంలో సోనోసూద్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన యాక్సిడెంట్ ప్లాంట్‌ను ఆదిరెడ్డి చెల్లెలు నాగలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఆదిరెడ్డి ఇంకా ఎంతో మంచిపేరు గడించాలని మెట్టుకూరు చిరంజీవిరెడ్డి కోరారు. ఆదిరెడ్డి మాట్లాడుతూ తాను ఇబ్బందుల్లో వున్న సమయంలో మెట్టుకూరు చిరంజీవిరెడ్డి ఉద్యోగం ఇప్పించి ఎంతగానో ఆదరించారన్నారు. మెట్టుకూరు చేసిన సేవ ఎప్పటికీ మరవలేనని ఆదిరెడ్డి



తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్టుకూరు నిరంజన్‌రెడ్డి, మాలేపాటి వెంకి పాల్గొన్నారు.

# గిరిజన బాలబాలికలకు నూతన వస్త్రాలు అందజేసిన వనితా లెజండ్స్

**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** కావలి పెద్దచెరువు శివరామసుబ్బయ్య కాలనీ ప్రాంతంలోని గిరిజన బాలబాలికల చేత కావలి వాసవీ వనితా లెజండ్స్ అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర దినోత్సవ కేక్‌ను కట్ చేయించారు. స్నాక్స్, నూతన వస్త్రాల్ని గిరిజన బాలబాలికలకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి మాట్లాడారు. గిరిజన బాలబాలికల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఆర్భాటాలు, ఆడంబరాలకు వృధాగా డబ్బు వెచ్చించకుండా గిరిజన బాలబాలికలకు స్నాక్స్, నూతన వస్త్రాలు అందజేయడంలో ఎంతో తృప్తి వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ క్లబ్ ట్రజరర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అమరా విజయ, ఉపాధ్యక్షురాలు బొగ్గవరపు శ్రీలక్ష్మి, జాయింట్ కార్యదర్శి అమరా కామాక్షి, సభ్యులు బొగ్గవరపు సావిత్రి, కనమర్లపూడి లక్ష్మి,రజనీ, చక్కా లీలావతి, గిరిజ, కొమ్మూర్తి కీర్తన తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

సంగం జనవరి 1 ప్రభాతవార్త సంగం మండలం వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి ఆద్వర్యంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.జనవరి ఫస్టు రోజు అవ్వాతాతలు పెరిగిన పెన్షన్ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. మాటనిలబెట్టుకునే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కొనియాడారు.ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.



## ముక్కోటి ఏకాదశికి అలయాల్లో ఘనంగా ఏర్పాట్లు


























## దళితనేత జన్మదిన వేడుకలు



**సీతారామపురం జనవరి 1 ప్రభాతవార్త:** సీతారామపురం మండలం దళితనేత కలివెల బాలస్వామి జన్మదిన వేడుకలతో పాటు, నూతన సంవత్సర వేడుకలనుఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్దానిక కేరళా ఇంగ్లీషుమీడియం పాఠశాలలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేకును కట్ చేసి ఆయనకు తినిపించి జన్మదిన, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, గుండ్లపల్లి తిరిపాలు, కేరళా ఇంగ్లీషుమీడియం స్కూల్ కరస్పాండెంట్ కురుచేన్, కె వందనం, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గ్రౌండ్ అభివృద్ధికి అనుమతి ఇవ్వండి



**బిట్రగుంట, జనవరి 1 ప్రభాతవార్త:** బిట్రగుంటలోని రైల్వే ఇన్స్‌టిట్యూట్ ఫుట్‌బాల్ గ్రౌండ్ అభివృద్ధికి అనుమతులు మంజూరు చేయాలని నెల్లూరు రైల్వే ఎడిఎన్ అపూర్వ వశిష్టకు బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం నెల్లూరులో రైల్వే ఎడిఎన్‌ని కలిసి వారి శుభాకాంక్షలు తెలిపి ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. బిట్రగుంటలో వాకర్స్‌కి ఎంతో సౌలభ్యంగా వున్న ఈ గ్రౌండ్‌ను దాతల సహకారంతో అభివృద్ధి చేయాలని తాము సంకల్పించామని అయితే తమ అనుమతి కోసం వేచి వున్నామని ఆయన దృష్టికి తీసుకురాగా తానే స్వయంగా పరిశీలించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా నిర్మించిన బిట్రగుంట రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డు మార్గాన్ని పరిశీంచాలని కోరగా సానుకూలంగా ఎడిఎన్ స్పందించారని వారు తెలిపారు. ఎడిఎన్‌ని కలిసిన వారిలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, సభ్యులు సత్యనారాయణాచార్యులు, ఎ.కె.సుందర్‌రాజ్, విజయ్‌శేఖర్, రామయ్య, జనార్దన్, చప్పిడి రవి, రైల్వే సూపరింటెండెంట్ ఎల్.మీనా, బిట్రగుంట రైల్వే అభివృది కమిటీ కార్యదర్శి ఎస్.కె.నూరుద్దీన్, కమిటీ సభ్యులు ఎ.కె.భాగ్యరాజ్, అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సూరాను సన్మానించిన దళితనేత అనీల్



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరం పురస్కరించుకొని వవ్వేరు బ్యాంకు చైరె మ్న్ సూరా శ్రీనివాసులురెడ్డిని వవ్వేరు బ్యాంకు మాజీ డైరక్టర్ , వైసిపి మండల ఎస్‌సిసెల్ అద్యక్షులు కుంచం అనీల్‌కుమార్ శాలువా కప్పి , నూతన సంవత్సర ,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 2024 మరోసారి జగనన్న సిఎం కావాలని ,వైసిపి అదికారంలోకి రావాలని వారు కాంక్షించారు. ఈ సందర్భంగా నేతలకు స్వీట్లు పంచిపెట్టారు.

## బోగోలులో ప్రశాంతంగా ఆంగ్ల సంవత్సరాది వేడుకలు



**బిట్రగుంట, జనవరి 1 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో ప్రశాంతంగా ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలు నిర్వహించుకున్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ప్రార్దనా మందిరాలలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం వంటి పుణ్యక్షేత్రాలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువైంది. ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ ఆదరణ కేంద్రంలో కప్పరాళ్ళతిప్పకు చెందిన దాసరి రాజేష్ దంపతులు అనాధలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పలు చోట్ల కూడా క్రీడలు నిర్వహించి బహుమతుల ప్రదానం కూడా చేశారు.

## మహిళలకు చీరలు పంపిణీ చేసిన గుర్రం సునీల్



**కావలి రూరల్, జనవరి 1 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామంలోని అరుంధతీయవాడ మహిళలకు ఆదివారం నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు గుర్రం సునీల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుర్రం సునీల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద మహిళలకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం చలంచర్ల పంచాయతీలో ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గుర్రం సునీల్‌ని పలువురు అభినందించారు. అనంతరం చీరలు పంపిణీ చేసిన సందర్భంగా అరుంధతీయవాడ మహిళలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కొమ్మిని కలిసిన టిడిపి నేతలు



**సంగం జనవరి 1 ప్రభాతవార్త:** మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడ్ని సంగం మండలం టిడిపి నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టిడిపినాయకులు గుళ్లపల్లి శ్రీనివాసులుయాదవ్, బాణా శ్రీనివాసులురెడ్డి, ఉక్కాల శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మంజుల తదితరులు ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులకు మాజీ ఎమ్మెల్యే నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ నాయుడుని సత్కరించిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు



**కావలి రూరల్, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కావలిలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుకి స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పూలబొకె అందజేసి దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ డాక్టర్ నాయుడు ఎల్లవేళలా వైద్యశాలలో అందుబాటులో వుంటూ వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా వుండి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో 86 సంవత్సరాల వయస్సులో కూడా నిరంత వైద్య సేవలు అందించిన ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు అని కొనియాడారు. ఆయన సేవలు మరువలేనివని వారు ఆయురారోగ్యాలతో వుండి ఎంతో మందికి సేవ చేయాలని కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయనను సత్కరించడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఎన్.శివకుమార్, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మొగల్ సలీంబేగ్, హ్యాపీ సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, లోక్‌సత్తా సభ్యులు యం.మాలకొండారెడ్డి, ఎపిజె అధ్యక్షులు షేక్ రఫీ అహ్మద్, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఎస్.కె.ఖాదర్‌బీ, విశ్రాంత అధ్యాపకులు ప్రసాదరావు, బి.ప్రసన్నకుమార్, గౌస్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాలేపాటి సుబ్బానాయుడుని మాలలతో, దుశ్శాలువాలతో ముంచెత్తిన నేతలు



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని టిడిపి నేతలు భారీ ఎత్తున తరలివచ్చి కనీవినీ ఎరుగని రీతిలో గజమాలలతో, పూలమాలలతో, దుశ్శాలువాలతో ముంచెత్తి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం కావలి పట్టణం, మండలాల్లోని టిడిపి నేతలు, కార్యకర్తలు తండోపతండాలుగా తరలివచ్చి పోటీలు పడుతూ మాలేపాటిని ఘనంగా సత్కరించారు. ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి చంద్రబాబు చేపట్టిన కావలి సభకు జననీరాజనం పలకడంతో ఒక్కసారిగా టిడిపి నేతల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలు వేసి మాలేపాటిని పెద్దఎత్తున సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర, జిల్లా పదవులు కల్గిన నేతలు, కార్యకర్తలు పోటీలు పడుతూ మాలేపాటిని సత్కరించారు. కావలి పట్టణంలోని మాలేపాటి నివాసం టిడిపి నేతలు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది.

## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన డీసీఎంఎస్ చైర్మన్



**కొడవలూరు, జవనరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు నివాసంలో ఆదివారం ఉదయం పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఆదివారం నూతన సంవత్సర సందర్భంగా అన్ని ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రధాన చర్చిలు, దేవాలయాల్ని విద్యుత్తు దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. కోవూరులోని ప్రధాన చర్చి అయిన శారాబిలాక్ సెంటినరీ మెమోరియల్ చర్చిలో సంఘకాపరి చర్చి పాస్టర్ డి. రాజేష్, ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మండలంలోని పలు చర్చిల్లో పేదలకు కానుకలను అందచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలు అందర్నీ అలరింపచేశాయి. చైర్మన్ పాటూరు జయప్రకాష్, వైస్ చైర్మన్ టి. లవకుమార్, కార్యదర్శి కలిచేడు రాజ్‌కుమార్, కోశాధికారి ఎం. సూరజ్‌కుమార్ చర్చి సభ్యులు ఉన్నారు.

## ఘనంగా ఆలయాల్లో పూజలు



కోవూరు, జనవరి 01 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని పార్వతీ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయం, వరసిద్ధి ఆలయం , కోదండరామస్వామి ఆలయం, షిర్డి సాయిబాబా ఆలయాల్లో ఆదివారం నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించు*కొని ప్రాత:కాలమునే స్వామి వార్లకు అభిషేక పూజలను ప్రధాన అర్చకులు ఘనంగా చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్ర మంలో పాల్గొని పూజ కార్యక్రమాలను నిర్వహించుకొన్నారు. ప్రాత:కాలమునే అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకులు



**వెంకటాచలం జనవరి 1, ప్రభాతవార్త:** వెంకటాచలం మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఉదయం నుంచి ప్రభుత్వ అదికారులకు పని చేసే శిబ్బంది పుష్ప గుంచాలతో, స్వీట్లు, శాలువలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, మండల పరిదిలోని నిడిగుంటపాళెంలో భాజపా మండల అద్యక్షులు కుంచె శ్రీనివాసులు యాదవ్ ఇంటి వద్ద మండలంలో బిజేపి నాయకులు కార్యకర్తలు వచ్చి గజమాలలతో, శాలువలతో శ్రీనివాసులు యాదవ్‌ను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మర్రిపాడులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**మర్రిపాడు, జనవరి1ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో ఆదివారం నాడు నూతన సంవత ్సర వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని దేవాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రజలు నూతన వస్త్రాలను ధరించి ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్నేహితులకు, కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నేడే మర్రిపాడులో ఎమ్మెల్యే పర్యటన

**మర్రిపాడు, జనవరి1ప్రభాతవార్త:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కంపసముద్రం సచివాలయ పరిధిలో పర్యటిస్తారని మండల వైసిపి కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి తెలిపారు . 2నుంచి4వ తేదీ వరకు కంపసముద్రం సచివాలయ పరిధిలో కంపసముద్రం, చాబోలు గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. ఈకార్యక్రమానికి మండలంలోని వైసిపి నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**నెల్లూరుటౌన్, జనవరి 1, ప్రభాతవార్త:** 36వ వార్డు ఇన్‌చార్జ్ పిండి సురేష్ పుట్టినరోజును పురస్కరించుకుని బుజ్జి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ చింతల జ్యోతి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్థిల్లాలని పేర్కొంటూ సురేష్ అందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నెల్లూరు నగరంలోని బుజ్జి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చింతల జ్యోతి రైతు బజార్ సెంటర్ వద్ద పేద ప్రజలకు దుప్పట్లు, ఆహారం తదితర వాటిని సురేష్ సరఫరా చేయగా వాటిని ట్రస్టులో ఆశ్రయం పొందుతున్న వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్‌పర్సన్ మాట్లాడుతూ పేద వారికి సహాయం చేయడంలో బుజ్జి చారిటబుల్ ట్రస్టు ముందుంటుందన్నారు. ప్రతి ఒక్కరు వారి పుట్టినరోజు, పెళ్లి రోజు ఇతర శుభకార్యాలను దృష్టిలో ఉంచుకుని ఆ రోజు పేదలకు చేతనైనంత సహాయ సహకారాలు అందించాలని కోరారు. తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదవారికి సహాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర, సునీత, తనూజ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ అనుమతికి సాంకేతిక లోపాలను సరిదిద్దండి



**నెల్లూరుటౌన్, జనవరి 1, ప్రభాతవార్త:** భవన నిర్మాణ అనుమతుల్లో చోటు చేసుకుని ఉన్న సాంకేతిక లోపాలను సరి చేయాలని ది కంసల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఆర్కిటెక్ట్స్ అండ్ లైసెన్స్ బిల్డింగ్ సర్వేయర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ నెల్లూరు అధ్యక్షులు వి.లలితారామ్ అన్నారు. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 నుంచి ఇప్పటివరకు ఎప్పటికప్పుడు భవన నిర్మాణ నియమ నిబంధనలను అనుసరించి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నామన్నారు. నిర్మాణదారులు సత్వరం అనుమతిని పొందే విధంగా ఈ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడమైందన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఈ సాఫ్ట్‌వేర్‌లో ఎన్నో మార్పులు చేసినప్పటికీ ఇంకనూ కొన్ని మార్పులు చేయాల్సి ఉందన్నారు. ఖాళీ స్థలం పన్ను కూడా జనరేట్ చేసే విధంగా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాలని కోరారు. సమాచారం నమోదులో ఏ ప్రాంతంలో జరుగుతుందో ఆ ప్రాంతం ఏ వార్డు సెక్రటేరియట్ అనుసంధానించబడిందో కోడ్ ఆటోమేటిక్‌గా జనరేట్ అయ్యేలా ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలని సూచించారు. నమోదు చేయగానే ఆ ప్రాంతంలో ఉండేటువంటి సర్వే నెంబర్లు మాత్రమే ఎన్నుకునే విధంగా సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేయాలన్నారు. సార్క్ నిర్మాణ అనుమతి కోరు ప్రాంతానికి సంబంధించి ఆ ప్రాంతం అప్రూవ్డ్ ఐనదా, కాదా అనే విషయం గతంలో అనుమతించిన ప్లాను అనేటువంటి ఒక ఆప్షన్ ఉండేలా మార్పు చేయాలన్నారు. దీని వలన గతంలో అనుమతి పొందిన భవన నిర్మాణదారులు పై అంతస్తులు లేదా అనుమతి ఉన్న నిర్మాణానికి అదనపు నిర్మాణం చేసుకునే దరఖాస్తుకు ప్రత్యామ్నాయం ఉంటుందన్నారు. అదనంగా అవసరమైన డాక్యుమెంట్లను జత చేయుటకు ఆప్షన్ పొందుపరచవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో సెక్రటరీ కె.శ్రీనివాసరావు, ట్రెజరర్ కె.రామరాజు, వైస్ ప్రెసిడెంట్ ఎం.విజయ్‌ప్రసాద్, యు.గిరీష్, ఎండి షబ్బీర్, మల్లికార్జున్, సత్యనారాయణ సింగ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఉప్పుటేరులో పడి వ్యక్తి మృతి

**ఉలవపాడు, జనవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని బద్దిపూడి గ్రామానికి చెందిన శివకుమార్‌రెడ్డి(35) ప్రమాదవశాత్తు ఉప్పుటేరులో పడి మరణించాడు. ప్రతి రోజు లాగే పశువులు మేపడానికి గ్రామ సమీపంలోని ఉప్పుటేరు వైపు వెళ్ళగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## మాట నిలుపుకున్న ఆదర్శ సిఎం జగనన్న



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త:** ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కసారి మాటఇస్తే అందుకు కట్టుబడి ఉండే గొప్ప నాయకుడని కౌన్సిలర్ షేక్ షకిలాబేగం, వైసిపి నాయకులు డాక్టర్ అల్లాబక్ష ప్రశంసించారు. జనవరి ఫస్ట్ 250 రూపాయాలు పెంచి 2750రూపాయాలు అవ్వాతాతలకు అందజేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతు పెన్షన్ వాలింటర్ల ద్వారా వేకోజాము నుండే ఇంటికి తీసుకొని వెళ్లి ఇచ్చన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వారు కొనియాడారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నాయకత్వంలో అవ్వాతాతలకు పెరిగిన పెన్షన్ అందజేయడం అదు ్భతంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యేకి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాకి, వైస్ చైర్మన్‌లకు, కౌన్సిలర్లకు, నాయకులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసిపి నేతల్ని సన్మానించిన నాయకులు



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డిని , సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డిని, మైనార్టీ నాయకులు అల్లాబక్షును పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కె టింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, రెడ్డిపాళెం సర్పంచ్ పత్తి వెంకటరమణారెడ్డి, పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దళితనేత సూదల వెంకటరమణయ్య, త్రిసభ్య కమీటి మెంబర్ మురళీ, కుంచం అనీల్ పలువురు వైసిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిన మన్నెమాల, ఆర్డీవో



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త:** కావలి ఎమ్మెల్యే నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కావలి ఆర్డీవో శీనానాయక్, వివిధ శాఖల అధికారులు, మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు, కుదవ, బంగారు వ్యాపారస్తులు, రైస్ మిల్లర్లు పూలమాలలు, దుశ్శాలువాలతో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## దళిత యువకుడిపై అమానుషదాడి చేసిన వైసిపి నేతను అరెస్ట్ చేయాలి



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త:** జీవనోపాధి కోసం పెట్రోలు బంకులో పనిచేస్తున్న దళిత యువకుడు గోచిపాతల తేజపై వైసిపి నేత మహేష్‌నాయుడు అమానుషదాడిని ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి తీవ్రంగా ఖండిస్తుందని నేతలు తెలిపారు. వైసిపి యూత్ కన్వీనర్, బాదుగులపాడు జెడ్పీటీసీ మహేష్‌నాయుడుని వెంటనే అరెస్ట్ చేసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి నేత దాడిలో గాయపడి కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న గోచిపాతల తేజను ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నాయకులు పరామర్శించారు. జరిగిన దాడికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దళితులపై అధికార పార్టీ గూండాల దౌర్జన్యాలు మితిమీరి పోతున్నాయని వారు ఆరోపించారు. దగదర్తి మండలం ఉలవపాళ్ళ పెట్రోలు బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజను శనివారం రాత్రి 9.30 గంటలకు వైసిపి నేత మహేష్‌నాయుడు అమానుషంగా దాడి చేశాడన్నారు. మహేష్‌నాయుడుకు సంబంధించిన గ్రావెల్ ట్రాక్టర్‌కు ఫోన్‌పే స్కానర్ ద్వారా డీజల్ కొట్టవద్దని డబ్బులు తీసుకొని ఆయిల్ పట్టాలని పెట్రోల్ బంకు ఓనర్ చెప్పడం జరిగిందన్నారు. ఓనర్ ఆదేశాల మేరకు డబ్బులు ఇస్తేనే డీజల్ పడతానని చెప్పడంతో ట్రాక్టర్ డ్రైవర్ మహేష్‌నాయుడుకు ఫోన్ చేశాడన్నారు. నేను తెలియదా అని మహేష్‌నాయుడు అడగడం గోచిపాతల తేజ తనకు తెలియదని మా ఓనర్ డబ్బులు తీసుకొని అయిల్ పట్టాలని చెప్పడం జరిగిందన్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వైసిపి నేత పెట్రోలు బంకు దగ్గరకు వచ్చి పనిచేస్తున్న గోచిపాతల తేజను విచక్షణారహితంగా చితకబాది కులం పేరుతో దూషించినట్లు ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నేతలు తెలిపారు.

## రాయల్‌సూపర్ మార్కెట్‌లో బహుమతులు అందజేత



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రాయల్ సూపర్‌మార్కెట్‌లో కస్టమర్లకు బహుమతులు అందజేశారు. రాయల్‌సూపర్‌మార్కెట్ యజమానులు కనుగెల్పుల సురేష్‌బాబా,తన్నీరు సుధాకర్,గాదంశెట్టి సత్యం,సరాబు వెంకటనాగేశ్వరరావులు ఆద్వర్యంలో ముఖ్యమైన రోజులలో కస్టమర్లకు బహుమతులు అందజేస్తున్నట్లు చెప్పారు.కస్టమర్ల కు ప్రతి 5,10,15,20,25 కూపన్లకు తగు బహుమతులు అందించినట్లు వెంకట నాగేశ్వరరావు తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం,నెల్లూరు అయ్యప్పగుడిసెంటర్, బాలాజి నగర్‌లలో తమ బ్రాంచ్‌లు ఉన్నాయని కస్టమర్లకు నాణ్యమైన సరుకులతోపాటు సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈకార్యక్రమంలో దర్శి వెంకటేశ్వర్లు,మేనేజర్ కమలాకర్ కస్టమర్లు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన ఆనం



**సంగం జనవరి 1 ప్రభాతవార్త** నూతన సంవత్సరం పురస్కరించుకొని నాయకుల ఇండ్ల వద్ద సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి వైసిపి నాయకులు వెంగారెడ్డి పాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూడా నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## సోమశిలలో నూతన సంవత్సర సంబరాలు



**అనంతసాగరం, జనవరి1ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం సోమశిలలోని క్రీస్తు సంఘం చర్చిలో పాస్టర్ ఐ.నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేకగీతాలు ఆలపించి ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం మందిరంకు వచ్చిన భక్తులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఐ సైమన్ ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీస్తు సంఘం పెద్దలు, క్రీస్తు సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సోమశిలలో పెంచిన వైఎస్ఆర్ పెన్షన్‌కానుక పంపిణీ



**అనంతసాగరం, జనవరి1ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం సోమశిలలో పెన్షన్ దారులకు ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా పెంచిన పెన్షన్లను గ్రామ వాలంటీర్‌లతో కలిసి గ్రామ సచివాలయ కన్వీనర్ బట్రెడ్డి పోలిరెడ్డి, ముక్కు మస్తాన్‌గౌడ్, గుండుబోయిన సరస్వతి పంపిణీ చేశారు. ఈసందర్భంగా సచివాలయ కన్వీనర్లు మాట్లాడుతూ అవ్వ, తాతలు, అక్క,చెల్లెమ్మలు , అన్నదమ్ములకు బాసటగా ప్రేతో జగనన్న ప్రభుత్వం పెంచి ఇస్తున్న పెన్షన్‌ను క్రమంగా 2500నుంచి 2750రూపాయలకు , అలాగే 3వేల రూపాయల వరకు పెంచుకుంటూ పోతూ పాదయాత్రలో చెప్పిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ కొత్తసంవత్సరం రోజున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెంచిన పెన్షన్ ద్వారా పేదల కళ్ళల్లో ఆనందం , ముఖంలో చిరునవ్వు ఆత్మగౌరవం తీసుకువచ్చారన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా నవరత్నాల కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. గ్రామ వాలంటీర్‌ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకు ప్రతినెల 1వ తేదీ టంచన్‌గా పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఘనత ఒక్క వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికేసాధ్యమన్నారు.గ్రామఉపసర్పంచ్ ఎస్.కె.మహబూబ్‌బాషా, వూసిపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా బిసి వెల్ఫేర్ అధికారికి సంక్షేమాధికారుల శుభాకాంక్షలు



**సంగం జనవరి 1 ప్రభాతవార్త** జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వై .వెంకటయ్యకు బిసి సంక్షేమాధికారిణిమల్లేశ్వరీ పలువురు వార్డన్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనకు పుష్పగు చ్ఛం ఇచ్చి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలి యజేశారు.ఈకార్యక్రమంలో పలువురు వార్డన్లు పాల్గోన్నారు.

## ఘనంగా టీడీపీ యువనాయకుడు కంచర్ల సుధాకర్ జన్మదిన వేడుకలు



**గుడ్లూరు, జనవరి 1, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ యువనాయకులు, యోదా డయాగ్నోస్టిక్ అధినేత కంచర్ల సుధాకర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. సుధాకర్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. సుధాకర్ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాజకీయంగా ఎదగాలని కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారు.

## బీదను గజమాలతో సత్కరించిన మాలేపాటి



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్రను టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గజమాలతో, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆదివారం నెల్లూరులోని బీద నివాసానికి మాలేపాటి టిడిపి నేతలతో వెళ్లి బీద రవిచంద్రను ఘనంగా సత్కరించి స్వీట్ తినిపించారు. ఒక్కసారిగా బీదను మాలేపాటి ఆలింగనం చేసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు చంద్రబాబు పర్యటన సూపర్ సక్సెస్‌కు అభినందనలు తెలిపారు.

## వైభవంగా పల్లకిసేవ

కోవూరు, జనవరి 1ప్రభాతవార్త : కోవూరులో వెలసియున్న శ్రీ రాంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం నూతన సంవత్సర సందర్భంగా ఆలయంలో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలను,నాగవళి పత్రాలతో పూజలు నిర వ్తహించారు. ఈ సందర్భంగా వారిస్వామికి పులంగిసేవ,పల్లకిసేవ కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పోలుదాసు శ్రీనివాసులు దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్యస్వామి,నందకుమార్‌స్వామి,తదితరులు ఉన్నారు.

## వైస్ ఎంపీపీని సత్కరించిన ఉద్యోగులు




కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డిని మండల పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి ఆదివారం ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామని నరసింహులురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్ల సంఘం నేతలు ఎస్ఎన్ఆర్ యువసేన నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోనిమండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలతలను ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ ఏఈ పరమేశ్వరలింగం, కార్యాలయ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో కార్యాలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి, శివకుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## చంద్రమోహన్‌రెడ్డి, రవిచంద్రలకు శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్, పెళ్ళకూరు



**నెల్లూరు జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం** కొత్త ఏడాదిని పురస్కరించుకుని తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు.శ్రీనివాసులురెడ్డిలు ఆదివారం అల్లీపురంలోని సోమిరెడ్డి, నగరంలో మాగుంటలేఅవుట్‌లో ఉన్న బీద.ర విచంద్ర నివాసాల్లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువా కప్పిపూలమాలలు వాసి సత్కరించారు. వారితోపాటు టీడీపీ నాయకులు పూడి.ఆనం ద్‌బాబు, జలదంకి.సుధాకర్, కనపర్తి.గంగాధర్, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేకపాటిచే 'వార్త' క్యాలెండర్ ఆవిష్కరణ



**వింజమూరు, జనవరి1ప్రభాతవార్త:** "వార్త" జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే వార్త యాజమాన్యానికి , సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వింజమూరు 'వార్త' రిపోర్టర్ సాదం వెంకట నర్సింహులు ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, వింజమూరు వైసిపి నాయకులతో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరింపచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్త దినపత్రిక మరింత ప్రజల మన్నన పొంది ముందడుగు వేయాలని, పత్రికా విలువలను ఇనుమడింపచేసేలా వార్త పత్రిక కొనసాగడం అభినందనీయమన్నారు. పార్టీలకతీతంగా వార్త అందరి మన్ననలు పొందుతూ మరింతగా పాఠకులకు చేరువకావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వింజమూరు సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన, వైసిపి నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి ,బండి కృష్ణారెడ్డి, మండాది గోవిందరెడ్డి, భోజనపు గోపి , కొండపల్లి రమేష్‌నాయుడు , అంకినపల్లి నర్సింహారెడ్డి, ఎనిమిరెడ్డి కొండలరెడ్డి, మద్దూరి చంద్రశేఖర్‌రెడ్డి, భోగిరెడ్డి చంద్రారెడ్డి, వార్డు మెంబర్ మురళి, రాయుడు తదితరులు పాల్గొన్నారు

## చైర్మపర్సన్ మోర్ల సుప్రజామురళీ దంపతులకు ఘన సన్మానం



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** నూతన సంవత్సరం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీలకు నాయకులు, అభిమానులు, ఘన సన్మానం చేశారు.కేకులు కట్ చేసి తినిపించారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దంపతులు కూడా బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం కౌన్సిలర్ల కు,ప్రజలకు, నాయకులకు అధికారులకు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరం అందరు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని వారు కాంక్షించారు. పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## మెప్మా పీడీ రవీంద్రకు శుభాకాంక్షలు తెలిపిన సమైక్య కార్యాలయ సిబ్బంది



**నెల్లూరుటౌన్, జనవరి 1, ప్రభాతవార్త:** మెప్మా సిబ్బంది, పట్టణ సమైక్య అధ్యక్షులు ఆర్పీలు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్రకు మర్యాదపూర్వకంగా కలిసి 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు నగరం సుబేదారిపేటలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పాలన అధికారి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ జె.చంద్రశేఖర్, డీసీవో రామసుబ్బారావు, ఐ.బి. అంకయ్య, బిఎల్ సురేంద్ర, సీఎం కాంతయ్య, హెచ్ఎం హర్షిత, సీవోలు, ఆర్‌పీలు, జిల్లా సమైక్య అధ్యక్షురాలు జ్యోతి, టిఎల్ఎఫ్ అధ్యక్షులు హరిత, మాధవి, శాంతి, ఎస్ఎల్ఎఫ్ లీడర్లు, సంఘ సభ్యులు కలిసి పీడీని ఘనంగా సత్కరించారు. రవీంద్ర మాట్లాడుతూ ఈ సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని మెప్మా ప్రగతి సాధించే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు.

## స్వర్ణ వెంకయ్యకు ఘన సన్మానం



**నెల్లూరుటౌన్, జనవరి 1, ప్రభాతవార్త:** మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు, సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్‌యుసిసి మెంబర్, మాజీ సీనియర్ కార్పొరేటర్ డాక్టర్ స్వర్ణ వెంకయ్యను మాలమహానాడు జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి 2023 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పూలమాలతో, శాలువాతో ఆయనను సన్మానించి న్యూ ఇయర్ వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బల్లి వెంకయ్య మాట్లాడుతూ తమ గురురు డాక్టర్ స్వర్ణ వెంకయ్య అతని కుటుంబసభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది పేద, బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి కొరకు నిత్యం సేవ చేసే భాగ్యం ఆ దేవుడు కల్పించాలని కోరారు. అలాగే తన సహచర నాయకులు, కార్యకర్తలు అందరూ మంచి భవిష్యత్తు కలిగి అందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సీరం మల్లికార్జునయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె సల్మాన్‌బాబు, జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు దమ్ము రాజశేఖర్, కట్టేటి మోహనకృష్ణ, జిల్లా నాయకులు సి.హెచ్.శ్రీనివాసులు, తురక గోపినాథ్, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం స్వర్ణ వెంకయ్య తన సతీమణి రమణమ్మ దత్త పుత్రికతో కలిసి చెన్నైలోని వేళాంగణి మాత చర్చికి వెళ్లి జీసస్‌ను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఫెలిడెల్ఫియా చర్చిలో ఉచిత వైద్యశిబిరం



**వింజమూరు, జనవరి1ప్రభాతవార్త:**వింజమూరు బిసికాలనీ సమీపంలోని ఫెలిడెల్ఫియా చర్చిలో ఆదివారం పాస్టర్ సంకె జోసఫ్ భార్య రూతమ్మ జ్ఞాపకార్థం డాక్టర్ మాశిలామణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వ హించారు. చర్చిలో నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని ప్రార్థనలకు వచ్చిన వారికి అన్ని రకాల వైద్యపరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులను , దుప్పట్లను పంపిణీ చేశారు . ఈసందర్భంగా డాక్టర్ మాశి లామణి మాట్లాడుతూ జోసఫ్-రూతమ్మలు దేవుని సేవలో నిరంతరం పరితపిస్తూ దేవుడు చూపిన మా ర్గంలో నడిచి ఈప్రాంతంలో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి చర్చి నిర్మాణం చేపట్టి క్రైస్తవ సోదరులకు బాసటగా నిలిచారన్నారు. చర్చి నిర్మాణం అనంతరం అనేక సమాజ సేవా కార్యక్రమాలను చేపడుతూ నియో జకవర్గంలోని ప్రముఖులచే వారిసేవలు కొనియాడబడ్డాయి. వారి తనయులు పాస్టర్ డేవిడ్, ఎఫ్రాయం, ఐజాక్,హెప్సిబ లు తల్లిదండ్రులు చూపిన బాటలో పయనిస్తూ నేడు పేదలకు వారికి తోచిన సహాయ సహకారాలు అందిస్తూ వారి తల్లిదండ్రుల పేరు చిరస్థాయిగా నిలిచేలా ఉన్నాయన్నారు.డాక్టర్ మాశిలామణి సతీమణి నిర్మల, ప్రశాంత్, కీర్తన, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్‌కు శుభాకాంక్షలు



**వింజమూరు, జనవరి1ప్రభాతవార్త:** నూతన సంవత్సరం 2023నుపురస్కరించుకొని విశ్రాంత డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాశిలామణికి వైసిపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాశిలామణిని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు .ఈసందర్భంగా డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని, కొత్త లక్ష్యాలను చేరుకోవాలని , కొత్త సంవత్సరం ఉజ్వల భవిష్యత్తును ప్రతి ఒక్కరికి దేవుడు ప్రసాధించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్, భోజనపు గోపి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఇంటూరి ఆర్థిక సహాయం



**గుడ్లూరు, జనవరి 1, ప్రభాతవార్త** గుడ్లూరుమండలానికి చెందిన ఇద్దరు కార్యకర్తలు, ఇటీవల కందుకూరులో జరిగిన దుర్ఘటనలో గాయపడ్డారు. గుడ్లూరు మండలం అమ్మవారిపాలెం గ్రామానికి చెందిన గుండెమడుగుల ప్రకాశంకు కాలు విరగగా, గుడ్లూరు గ్రామానికి చెందిన కొమ్మిమాల్యాద్రి స్వల్పంగా గాయపడ్డారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వారిద్దరిని ఫోన్లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. గాయాలు నుంచి కోరుకునే వరకుఆర్థికంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాగా ఆయన ఆదేశాలతో గుడ్లూరు మండలం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఇతర నాయకులు వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వైద్య ఖర్చుల కోసం ప్రకాశంకు రూ.30వేలు, మాల్యాద్రికి రూ.10వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పువ్వాడి శ్రీను, పార్టీ నాయకులు రావూరి వేణుగోపాల్, పువ్వాడి వేణుగోపాల్, మేకపోతుల రాఘవయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు చెన్నారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.